



ఇయ్యది
రాజమండ్రి, బుక్‌సెల్లరు, అండ్ పబ్లిష
మాడేటి సన్యాసయ్యగారిచే
ప్రచురింపఁబడినది.
మొదటికూర్పు 1000
రాజమహేంద్రవరము
దేశీయవిద్యాలయ ముద్రణాలయమున
ముద్రితము.

శ్రీరస్తు.

శ్రీరామచంద్రాయనమః

మైరావణచరిత్రము.

శ్లో॥ షష్టియోజన విస్తీర్ణం శతయోజనమాయతమ్।
అష్టద్వారపురీలంకా సప్తప్రాకార వేష్టితం
త్రికోటి కోటకంచైవ నవకోటి శివాలయం।
చాతుర్లక్షం చ వీథీనాం రావణేశ్వర రక్షితం॥

వ॥ ఇట్టిలంకాపట్టణమందు పాతాళలంకేశ్వరుండైన రావణుండు వజ్రవైడూర్య నీలగోమేధిక, పుష్యరాగ మరకత మాణిక్యమౌక్తిక ప్రవాళరుచులచే వెలుగుచుండు దివ్యసింహాసనమందు గూర్చుండి పాతాళలంకలోనున్న తనస్నేహితుడైన మైరావణుని తనమనస్సున తలంచగానా మైరావణుండు, ప్రత్యేకముగా యెదుట నిలిచియున్న జూచి ఓయిమైరావణా! యిప్పుడు నాకు సంభవించియున్న కష్టమును వింటివా రామలక్ష్మణులను రాచకొమారులువచ్చి నాచెల్లెలైన శూర్పణఖను ముక్కుచెవులుగోసి పంపగా నదిచూచి నేనుర్రోషపడి మారీచునితో గూడిపోయి మాయచేసియారాముని భార్యయైన సీతనుదెచ్చి లంకలో నుంచితిని. అటుతర్వాత వారామారీచునిజంపి కోతిగుంపులగూర్చుకొనివచ్చి సముద్రమునకు వారధిగట్టి లంకాపురమును బ్రవేసించి ప్రహస్తాదిమంత్రులను బంధుజనంబులుదాయాదులు మొదలయిన లక్షకొమాళ్లను చంపిరి. అతికాయ మహాకాయ విరూపాక్ష అకంపన మకరాక్షస సింహోదర మహాపార్శ్వ కుంభనికుంభులు యింద్రజిత్తు మొదలగువారును హతులైరి. మూలబలమంతయు నిర్మూలమయ్యె. విభీషణుండుపోయి పగవానితోగలయుటచేత నింతపనివచ్చె నేమిసేయుదునని దుఃఖించుచున్న నామైరావణుం డనేకవిధములఁ బ్రార్థింపగాఁ జూచివిని యా

[illegible] యుండుము [illegible]
[illegible]ను బట్టితెచ్చి కాళికాదేవికి బలియిచ్చెదనని పలుకగా రావణుండతి వేగ. యానందభరితుండై తన మెడలోనున్న చంద్రహారమువిడిచి యా మైరావణుమెడలోవేసి నన్ను కాపాడిరక్షించుమని స్తోత్రముచేసి తదుం పగా నామైరావణుడు తనకు నివాసస్థానమయిన పాతాళలంకకు ప్ర వేశించి యాలోచించుచుండెను. అచ్చట శ్రీరామచంద్రుని సమీపమం దున్న విభీషణుండు త్రిలోకకంటకుండైన రావణుండు దెబ్బదినిపోయి మరలయుద్ధమునకు రాకయుండుటకు కారణంబేమియని యాలోచించి లంకకుఁబోయి. తన ప్రియురాలైన సరమనుజూచి మాయారావణుని వృ త్తాంతమంతయు నెరింగివచ్చి ఓహోహో హో సుగ్రీవాంగద హను మజ్జాంబవంతులారా మోసమువచ్చెను వింటిరా రామస్వామివారిచేత శిరముగొట్టబడిన దశకంఠుఁడు తనస్నేహితుండు పాతాళలంకలోనున్న మాయకాడగు మైరావణుని తనసమీపమునకు రావించి తన దుఃఖము నంతయు నతనికి దెలిపి మొఱబెట్టగా నామైరావణుండతనిమొఱనాలకించి భయపడకుము రామలక్ష్మణులనుబట్టితెచ్చి ఇదిగో నేటిదినము కాళీ కాదేవికి తప్పక బలియిచ్చెదనని నంతయుబలికిబోయియున్నాడు నేటి రాత్రికి యేవిధముచేతనైనను వాడు మోసపుచ్చి రామలక్ష్మణులను గొ నిపోగలడని చెప్పగావిని యాసుగ్రీవాదివానరులుదిగులొంది యిందు కునుపాయం బెయ్యదియో చెప్పుమననప్పు డావిభీషణుండాంజనేయుని జూచి యిందుకాగలకార్య మితనివలననగాని యొరులచేత గానేరదని చెప్పగావిని సుగ్రీవాదివానరులు విభీషణుండును ననేకవిధములుగా నా యాంజనేయుని స్తోత్రపూర్వకముగ ప్రార్థింపనాహనుమంతుండుబ్బవించి మంచిది నాప్రతాపజూడుండని తనవాలముపెంచి క్రిందను పాతాళలోక పర్యంతము పైనక్షత్రమండలపర్యంతము తనవాలముచేత కోటనేర్పర చి నడుమ నొకద్వారంబు గావించి తాను ధర్మరాజువలె జాగరూక డై కనిపెట్టియుండెను. కోటలోపల సుగ్రీవాంగద జాంబవద్గవయ

[illegible]
[illegible]సుకొని చుట్టును గస్తుతిరుగుచుండిరి.

అప్పుడు పాతాళలంకలో మైరావణుండు రాత్రియందు వజ్రమునవలె [illegible] [illegible] యాతనిభార్యయైన చూతంగి యాతని యభిప్రాయము గ్రహించి [illegible] [illegible] దుర్బుద్ధి మీకేల గలిగెను. రావణుండు సీతను దెచ్చి తన [illegible] [illegible]క్షత్రాదులను నాశనము జేసికొనెను. లంక పాడుపడెను. ఇప్పుడు మీరు రామ లక్ష్మణులను దెచ్చితిరేనిమన లంకకును చేటుసంభవించుట సంశయము లేదు. గావున మీ రీకార్యము చేయవలదు. నామాటవిని యాస్వాముల తెరువు పోకుండుడని యనేక ప్ర కారంబులు జెప్పినను వినక మైరావణుడు మంత్రులనుజూచి ఓయిఘుటికా ఓయి చర్మికా ఇప్పుడుమీరిద్దరు వెళ్ళి యావానరులకు దెలియకుండునట్లు మాయోపాయంబు జేసి రామలక్ష్మణుల నిచటికి దోడి తెండనియాజ్ఞాపింప నందుకు వారలు సమ్మతించి [illegible] మనుష్యుల దెచ్చుట యెంతమాత్రము ఇదిగో తెచ్చెదమనిచెప్పి యాఘుటిక చర్మికులు [illegible] రామలక్ష్మణులున్న చోటికివచ్చి యంతయు వెదకి త్రోవగానక పాతాళలోకప ర్యంతముభూమిలో జొచ్చిచూచి నక్షత్రమండలపర్యంతము ఆకాశమున వెదకిజూచి [illegible]గానక విశేషముగవలసిసొలసి యాఘుటికుండుపదిగడియలపాడువు[illegible]పండ్లతో నాపు [illegible] కళేవరము [illegible] జాలక పండ్లువిరిగి భంగపడెను [illegible]చర్మి కుండును [illegible] విరిగి భంగపడిపోయెను. ఇట్ల ద్దరుభంగపడి [illegible] పాతాళలంక లోనున్న మైరావణుని వద్దకు వచ్చి ఓయిరాజా మేము [illegible] పురముపోయియు వారలున్న చోటుగనుగొనక [illegible] భంగపడివచ్చితిమనివిన్నవింప నామాటలువిని మైరావణుడు [illegible] విధంబు చేత [illegible] రామలక్ష్మణులవంచించి తెచ్చెదనని [illegible] విభీషణుని భంగి మాయావే షంబుదాల్చి హనుమంతుడున్న తావుకు వచ్చి ఓయి హనుమంతా రాక్షసుని కార్యమందు [illegible] [illegible]ముగనుండుమిక [illegible] దిగాన నంతవరకు రామలక్ష్మణులను [illegible] యని చెప్పి యాతని ముఖద్వారము ప్రవేశించి ఆమార్గమున లోపలికి వెళ్లి రామలక్ష్మ ణులంగని వారి మీద మోహజనకమగు పొడిచల్లగా మూర్ఛిల్లి[illegible] రామలక్ష్మణు లనిద్దర నొక్క పెట్టెలోనుంచుకొని మరల హనుమంతుడున్న తావుకువచ్చి లోపల శ్రీరామలక్ష్మణులున్నారు బహు జాగ్రత్తగానుండుము. ఇట్టి సమయమున మైరావణుం డు [illegible] మాయోపాయంబు [illegible] నీకును దెలిసియున్నందున నేజెప్పనక్కరలే దు జాగ్రత్తగానుండుమని మాయవేషి రాములక్ష్మణులున్న పెట్టెను తనతో [illegible] పాతాళలంక జేరి యందుండు కాళికాదేవిగుడిలో పెట్టెనుంచి బీగము తగిలించి ముద్ర వేసి తనయింటికివచ్చి తన భార్యయున్న యంతఃపురము ప్రవేశించి భాగ్యముజూచి [illegible]

[illegible] వచ్చి [illegible] అనుటయు [illegible]
[illegible]ంచి [illegible] యుద్ధము వచ్చియుండగ [illegible] వారు కాళికాదేవికి బలియివ్వబో
వుచు ఉండుటకు [illegible] లేదని [illegible]చెను.

అంతట ప్రొద్దున విభీషణుండు గస్తుతిరుగుచువచ్చి హనుమంతునిజూచి హెచ్చరింపగా [illegible] పడిదెబ్బకు ఓయివిభీషణా నీవిప్పుడువచ్చి మెచ్చటించిపోతివిగదా మరల ఇంత త్వరితముగ నేలవచ్చితివనగ నప్పుడు విభీషణుండు మైరావణుడువచ్చి మోసపుచ్చి రామలక్ష్మణుల నెత్తుకొనిపోయి యుండునని యూహించి యతిత్వరితము లోపలికిపోయి చూడగా నచట రామలక్ష్మణులు గనుపింపరైరి కావున గుండెలు ఝల్లుమనియూర్పుల్మి కొంతసేపటికిం చూక ంతర్థ ర్యము [illegible] సుగ్రీవాది వనచరులంజూచి యో స్నేహితులారా మాయావియైన మైరావణుండు మోసముచేసి రామలక్ష్మణుల నెత్తుకొనిపోయెనని దీనుండై పలుకగా విని వనచరులందరు ఘోరముననియేడ్చిరి. అప్పుడా విభీషణుండు ధీరతచేత నేమియుంతోచక రామ రామయనుచుండ సుగ్రీవుండు జాంబవంతుండును అంగదుండును లోనగు వానర వీరులందరును దుఃఖముచేత తొందరపడి ముందరచేయవలసిన కార్యంబేదియు నిశ్చయించకగా నేమియు [illegible] దుఃఖాక్రాంతుడైన విభీషణుం డిట్లనియె.

ఓ వనచరులారా చింతించుటవలన నేమి కార్యముగలదు నేనొక యుపాయము చెప్పెద వినుడి లంకకెదురు పార్శ్వంబున పదియోజనముల దూరమున ఖలావినోదము గలిగియుండు నొక యుద్యానవనముగల దావనములో నాలుగు గజములదూరము నిడుపును వెడల్పును గలిగి యత్యంత రమణీయంబయిన యొక కొలనుగలదా కొలనులోననేక జాతి పుష్పములుగల వా పుష్పంబులన్నియు నతిసుందరంబగు నొక తామరకొలనులు వికసించియుండును. ఆతామరపుష్పములో సూక్ష్మరూపియైయిద్ద్వారమునందు రంధ్రములగుచుండు లోపలికి వెళ్ళునప్పుడచటనొక శృంగారమయిన పాతాళలంక గనుపడును. ఆలంకలో మైరావణుండు వాసము చేయుచున్నవాడు వాని వధియించి రామలక్ష్మణులను దేవలయునని జెప్పగావిని హనుమంతుండు ఇది విభీషణుండు చేసిన పనిగాని యొండొరులు జేసినదిగాదు. మంచిది గాని వీని భద్రముగ నుంచుడనియు నగరమున కప్పగించి తాను గగనమార్గమున నెగసి ముప్పది యోజనములదూరముగడచి యాతటాకమును గాంచి దాని నడుమనున్న తామరపుష్పమును జూచి సూక్ష్మరూపియై

[illegible] దిగబోయి హనుమంతుండు లంకలో [illegible] ముకొంది మొదటిద్వారము జొరబడ బోవుచుండ నందు నాద్వారపాలకుండైన మత్స్యవల్లభుండు ఆంజనేయునిజూచి నీవు నాకు దెలియని యట్లు [illegible] నెక్కడికి వెళ్లెదవని యడిలించుచు యాంజనేయుని పాదములంబట్టి గిరగిరత్రిప్పి విసర వేయగా నప్పుడు బయటనున్న తామరకొలనులో బడి యాహనుమంతుండు [illegible] తకార్యంబుజూచి వీడు బహు పరాక్రమశాలియని శ్లాఘించుచు మరల తామరపువ్వులో జొరబడి మునుపటివలె మొదటిద్వారంబులో పోవుచున్న హనుమంతునిగాంచి మత్స్యవల్లభుండు మాటిమాటికి వచ్చెద వేమని చెప్పివిసరివేయుగా నిమ్మాట నాంజనేయునకు కోపమువచ్చి మత్స్యవల్లభునితో నతిఘోరంబగు యుద్ధముజేసి దెబ్బలు పడి [illegible] లసి యాతనితో యుద్ధము సేయనేరక నిట్టి పరాక్రమశాలియగు నీ వెవ్వడవు నీ పేరి నీతల్లిదండ్రుల పేరేమి చెప్పరా యనియడిగిన హనుమంతునియందా మత్స్యవల్లభుండు కరుణించి యిట్లనియె.

ఓరి చెప్పెద వినరా మహాబల పరాక్రమశాలి యగు హనుమంతుండనువాడు సీతాదేవిని వెదకుచు లంకమార్గమును బట్టి సముద్రముదాటిపోవుచుండెను. ఆమార్గాయాసమున నతని దేహమున నమర్చియున్న చెమటలో ఒక బొట్టుజారి సముద్రములోబడెను. దానినొక మత్స్యముమ్రింగగా నది గర్భమై దానివలన నేనుజనియించితి. నా పేరు మత్స్యవల్లభుండు, నాతండ్రి పేరు హనుమంతుండనిన విని యాంజనేయుడాశ్చర్యపడి కొమారుని యాలింగనము జేసుకొని నేను హనుమంతుడను రామలక్ష్మణులను మయిరావణుండెచ్చటికి తెచ్చెనంగున నేడాస్వాములను వెదకి వచ్చినానని చెప్పగానే హనుమంతుని మాట మత్స్యవల్లభుండు సమ్మతించలేక మంచిది. ఇప్పుడు నీరూపము జూపుమని యడుగగా మంచిది నానిజరూపమును జూపెద చూడుమని పూర్వము లంకామార్గమున పోవువేళ ధరించిన స్వరూపమును జూపగా మత్స్యవల్లభుండు తాను విధేయుండయి తండ్రికి ప్రదక్షిణ నమస్కారంబులు జేసి నాతప్పు క్షమింపవలయునని యనేక విధంబుల స్తోత్రములచేత ప్రార్థింపగ హర్షించి కుమారుని దీవించి కుద్దపెట్టుకొని నేను రామకార్యార్థమయి వచ్చినాను ఈలంకలోనున్న మర్మంబులన్నియు దెలియ జెప్పుమనిన మత్స్యవల్లభుండది ధర్మంబుగాదు అతనియన్నంబుగని యతని మర్మంబులు జెప్పుట యుక్తంబుగాదు. అయినను నీవు నాకు తండ్రివి యింతియేగాక రామకార్యార్థమయి వచ్చినావుగదా మంచిది నీకొక యుపాయము జెప్పెదవినుము ఈద్వారముదాటిపోవగా నావల నొక తామరకొలనువున్నది దానిప్రక్క నొక ద్వారముగలదా ద్వారమునందు [illegible]

[illegible] కాపాడుచుండ కొండలవంటి నలువదికోట్ల రక్కసులు నిండియున్నారు. దానిని దాటిపోవగా లంకాపురి ధ్వజస్తంభము గావించు వద్ద తొంబదికోట్ల రాక్షసులున్నారు. అదిగడచిపోతే పిమ్మట కాళికాదేవియొక్క గుడియున్నది నీవాప్రదేశమునకు వెళ్ళినపక్షమున అచ్చట సన్నియు దెలియవచ్చును పొమ్మనిన మంచిదియని హనుమంతుండు మత్స్యవల్లభుండున్న ద్వారముదాటికొంతదూరముపోవగా నక్కడనొక్క తామరకొలనుండెను దానిలోపద్దిగజనులద్రూపముపోయి కూర్చుండియుండగా, నచ్చట మైరావణునితోడబుట్టునైన దుర్దండియనునది రామునకు సౌమిత్రికి నభిషేకముచేసి కాళికాదేవికి బలియిచ్చుటకు యుదకమునిమిత్తమయియొక బంగారు కలశముకొనితామరకొలనుచేరి ఓరా శ్రీరామచంద్రా యీ మయిరావణునిమాయల్లో నెందుకు దొరికితివియని కొనియాడుచుండ నదివిని యాంజనేయుండు సంతోషించి దుర్దండితో నప్పుడు విహితముజేసి తావచ్చినకార్యమంతయు దెలియజెప్పి యామెనూరడించి కాళికాదేవియున్న తావుజాడపువినియడిగి యామెకుదైర్యంబుజెప్పి । తాను చిన్నకప్పరూపముదాల్చి యాదుర్దండిచేతనున్న కలశోదకములోపల ప్రవేశింపగానప్పుడాదుర్దండితాదెచ్చిన కలశమున నుదకమునిండించికొని తులారంధ్రములో జొరబడగా నాతులారంధ్రము విరిగిపడెను అప్పుడు దుర్దండి యుదక కలశమును నావల బడవేయగానచ్చట వాసము చేయుచున్న నలువదికోట్లరక్కసులును దుర్దండిని బట్టుకొని దొంగతనముగా నెవ్వరిని దెచ్చితివనగా నీ తలో కప్పగానున్న ఆంజనేయుండు బ్రహ్మాండరూపముతో బయలుదేరి యారక్కసులందరిని నిమిషమాత్రమున బరిమార్చియంతట దుర్దండిని నెంటబెట్టుకొని ధ్వజస్తంభమునకు దగ్గరగా నందున్న తొంబదికోట్లు రాక్షసులు తిరుగబాటుదురించగా వారలనందరిని వాలంబునజుట్టి నేలంబడగొట్టి ఆ రాక్షసులనందరిని జంపి కాళికాదేవి గుడికిపోయి చూడగా బంగారు గోపురంబులును ముత్యాలచాందిట్లు రత్నమయస్తంభములునుగలిగి దేదీప్యమానమై వెలుంగుచున్న ఆ గుడిలోనుండు కాళికాదేవిని దర్శనముచేసి అనేకవిధస్తోత్రములచేత నమ్మవారిని వేడగా నాదేవి యాంజనేయునికి ప్రత్యక్షమయి ఓయి రామకార్య ధురంధరా శ్రీరామసౌమిత్రులిద్దరును మాయపాడచేత నీ పెట్టెలో బంధించియున్నారు, చూడుమని చూపనింతలో నక్కడనుండునట్టి ఇరువదికోట్ల రక్కసులును తిరుగబడి యుద్ధమునకు తారసిల్లిరి. వారలనందరిని క్షణమాత్రమున కాళికాదేవికిని బలియిచ్చి త్రిపురసుందరియైన కాళికాదేవి యిదిగో నీ దురాత్ములనందరినియిచ్చితి యికముందనేక రాక్షసులబలియివ్వదలంచియున్నానని స్తోత్రము జేయుచున్నంతలో పాతాళలంకలోజొచ్చి తులారంధ్రంబులుపాడిచి యిక్క

యమున్న రాక్షసులనంహరించి కారాస్తంభమునందున్న వారలనందరకుదయోక్తి కాళి
దేవికాళ్ళపచ్చి యుదటనున్న అరువదికోట్ల రాక్షసుల హతంబుజేసి కూర్చుండియున్న
సమయమున యిదివిని యామైరావణుండు హనుమంతునిరాకరయింగి యాగ్రహించి
ప్రచండమయినకోపంబుతో తనమంత్రులను ప్రధానులనుజూచి ఓయి మేఘవర్ణ
డా ఓయి ఘటికా ఓయి సుచర్మకా ఓయిభయిరవముఖా మీరునలువురును కోతి
యాకోతిని బట్టుకరండనిన వారామాటలువిని యా కోతియనగా నెంతమాత్రం బిద్దిగో
పట్టితెచ్చెద మనిచెప్పి మేఘనాధుడు నాలుగుకోట్ల రాక్షసులతోడను ఘటకుం డారు
కో ట్ల రా క్ష సు ల తో డ ను సు చ ర్మ కుం డు నా లు కో ట్ల రా క్ష సు
తో డ ను బ యు లు దే రి భే రి మృ దం గాది వా ద్య ము ల తో డ ను ర
గజతురగ పదాతులతోడను చిరుతపులులు ముల్లపందులు నక్కలు పాములు తేళ్ల
--యిటువంటి క్రూరజంతువులు వాహనంబులుగాగలిగి మేఘంబులతో చిత్రవిచిత్ర
హంబులతో భేరీమృదంగంబులతో భయంకరములైన పెడబొబ్బలతో కోతినిబట్టి క
ట్టండి కొట్టండి యనుచు బయలుదేరినరాక్షసుల నాంజనేయుండుజూచి కాళికాదేవి
తల్లి అనేకదళములువచ్చుచున్నవి రామలక్ష్మణులను భద్రముగ కాపాడుము. మైరావ
ణుండు మాయజేసి రామసౌమిత్రులంగొనిపోవును. నీ ప్రాణములుపుచ్చుకుందును భద్ర
మనిచెప్పి యామగ్గుండిని నక్కడవేయుంచి తాను యుద్ధాభిముఖుండై బయలువెడలి
ల్లున సింహనాదముసేయగా నాపాతాళలంకయంత యల్లకల్లోలమై గడగడవణకస
గెను. పిమ్మట రాక్షసులు గదాచక్రాది తోమరభిండివాల పలఘత్రిశూలములు మొద
లైన యాయుధములతో హనుమంతుని వేయగా నతం డందులో నొకత్రిశూలము నొడ
సిపట్టుకొని సేనలో దొచ్చి శూలంబుతో నొక్కొకక్కపోటుకు యిన్నూరు మున్నూర
రాక్షసుల బొడుచుచు యేనుగులు గుర్రములు పదాతులనుగొట్టి పడవేయుచు వాల
బుతో జుట్టి నేలంబడగొట్టుచు రెండు చేతులంబట్టి నేలకురాచుచు నీప్రకారమువచ్చి
సేనలంతయు మృతిముగావించి మకరవాహనముమీదవచ్చిన మేఘవర్ణుని వానిక
పాదంబు పట్టుకొని త్రిప్పిచంపెను. పిమ్మట కంకరగాడిదెమీద గూర్చుండి పోరుటకువచ్చి
ఘటకుండా హనుమంతునిమీద ననేక బాణవర్షములు గురియించి నొప్పింపగా హన
మంతుండా గ్రహంబున వానిపైదుమికి రొమ్ముపగలగొట్టిచంపెను. అదిజూచి సుచర్మ
కుండతిగోపంబుతో నొక ముండ్లపందిపై నెక్కి యుద్ధమునకువచ్చి యా హనుమ
తునిమీద ననేక బాణములు వేయగా వానిఖడ్గమునొడసి గొనుకొని దానిచేత వానిశి
ముఖండించెను అటుపిమ్మట భైరవముఖుండాంజనేయునిపై దవికి భీరంబుల

అప్పుడాతని తోకను బిగబట్టి గిరగిరం ద్రిప్పి నేలంబడగొట్టి చంపెను తర్వాత సైన్యంబులం దెల్ల నిశ్శేషంబుగ హతంబుచేసి యుద్ధరంగము విడిచి కాళికాదేవియున్న గుడికో [illegible] తెరచి సాష్టాంగదండప్రణామంబు లాచరించి యుట్లనియె.

ఓతల్లీ [illegible] తనసేల సేనలను నైవేద్యము చేసికొను ప్రయత్నోద్యమనగా కాళికాదేవి సంతసించుచుండెను అపాతాళలంక రక్తప్రవాహములనునిండియుండుటయే గాక కండలు పేగులు తొడలు మొదలగు మాంసములతో నిండి భూతప్రేతపిశాచడాకినీశాకినీ బ్రహ్మరాక్షస బేతాళములు మొదలగు గ్రహముల కునికిపట్టయి కానబడి యుండెను. పూర్వోక్తంబగు బేతాళాదిగ్రహము లాంజనేయునిబొగడుచు యథేచ్ఛముగ రక్తమాంసంబుల మెక్కుచుండెను. యిట్లు అల్లకల్లోలమైయున్నంజూచి హతశేషులైన రాక్షసులు భయపడి పరుగిడుచు తమదొరయగు మైరావణునియొద్దకు వెళ్లి దేవా స్వామి మీచేతపంపబడిన పలువురు మంత్రులను సేనలతో హతమైరని చెప్పగా విని మైరావణుండు మండిపడి సింహముఖుడు మొదలగు మంత్రులతో నిట్లనియె. ఓయి సింహముఖా ఓయి సర్పముఖా ఓయి కర్కాటముఖా అని యిట్లనేకముఖులు అనేకరూపములుగల మంత్రులంజూచి యిప్పుడు మీరందరుపోయి [illegible] సాహ్లావింపగా వారలు స్వామీ మహాప్రసాదము [illegible] చెప్పి రథంబు గజంబులు గుర్రములు కాల్బలంబులు [illegible] కంబులు సంచరశాతిదెలు పాములు తేళ్లు మొదలగు [illegible] బలసమేతులై పదునెనిమిదికోట్ల వీరరాక్షసులతో [illegible] చెలంగ పెడబొబ్బల అట్టహాసములు సింహనాదము చేయుచు [illegible] డి యని మెప్పుచు సముద్రము పొర్లి వచ్చుచున్నదో యనునట్లు దోచుచున్న [illegible] క్షస సమూహముసుజూచి హనుమంతుండు మరల కాళికాదేవికి వందనము చేసి మ్రొక్కి యిట్లనియె.

ఓతల్లీ అనేకకోట్లరాక్షసులు యుద్ధముగోరి వచ్చుచున్నారు వారల నందరిని నీకు బలియివ్వబోవుచున్నాను యీశ్రీరామసౌమిత్రులను దుర్గండిని భద్రముగ గాపాడుమని పలికి యెదురువచ్చుచున్న రాక్షసుల దిక్కుదిరిగి దిక్కులు పిక్కటిల్లగనబలంబుకొలంది యట్టహాసంబుచేయుగా నాపాతాళలంకేశ్వరుడును దబ్బునకూలపడి గడగడ వణకసాగెను. వచ్చిన సేనలు భ్రమసి చెవులు చిల్లులుపడి చచ్చిపోయెను. అప్పుడు కాళికాదేవియును గడగడవణకి యిదేమి యకాలప్రళయముగనున్నది యని యాశ్చర్యంబునొందెను. తక్కిన సేనలు ప్రల్లకల్లోలమాయెను యిట్లొక ముహూర్తమందరు భ్రమచెంది యుండ మరికొంతప్రొద్దుకు తెలివిదెచ్చుకొని చక్రగదాసితోమరభిండివాలాద్యాయుధంబులచేత నారాక్షసులుహనుమంతునినొప్పించి బాణవర్షంబులు గురియింప నప్పుడాహనుమంతుండది లెక్కింపక జోరబడికొట్టుచు తనవాలంబునజుట్టి నేలంబడగొట్టుచు చేతులచే గుద్దుచు కాళ్ల చేదన్నుచు పండ్లతో గరచుచు రథంబులతో రథంబులను యేనుగులతో యేనుంగులను గుర్రంబులతో గుర్రంబులను గొట్టిచంపుచు పదాతుల నేలరాచుచునిట్లు చతురంగబలమంతయు క్షణమాత్రంబున సునాయాసంబుగ సంహరించి మరల కాళికాదేవియొద్దకువచ్చి నమస్కరించి యిట్లనివిన్నవించెను.

ఓతల్లీ నియనుగ్రహంబువలన ననేకకోట్ల రాక్షసుల నొక నిమిషంబునబరిమార్చి

వచ్చితిని గాన దీనిని గయికొని యారగింపు మనగా నాదేవియత్యంతానంద భరితురాలై యుండెను అప్పుడు కాళ్లువిరిగియు నడుములు సెగిరియు చేతులువిరిగియు నెత్తురు గ్రక్కుచు బాధింపబడుచున్న హతశేషులగు రాత్రించరులు తామువచ్చినదారిబట్టి వెళ్లి పాతాళలంకేశ్వరునిం జూచి యో మైరావణా నీవుపంపిన మంత్రులు ప్రధానులు చతురంగబలంబుల సహితము నాశనంబై హతంబయ్యెనని చెప్పనప్పుడా మైరావణుడు మండిపడి లేచి కనులెఱ్ఱ జేసి తానే యుద్ధమునకు బయలుదేరు సమయంబున తనసారథినిం జూచి రథము శృంగారించి తెమ్మనగా నతడు వెయ్యిగుఱ్ఱంబులు గట్టి లక్షగంటలచే మ్రోయుచున్న రథమాయత్తంబు చేసి తేగా నప్పుడు మైరావణుండు తనప్రియురాలయిన మాతంగినిం జూచి యిట్లనియె.

ఓయి ప్రియురాలా నేనుపోయి రామలక్ష్మణులను గొనితెచ్చి కాళికాదేవికి బలియిచ్చి వచ్చెదనని పలికిన మాతంగివిని యోప్రాణనాథా నీకుదయించిన గతి యీలాగున్నది గాబోలు యిట్లుండగా నామాటలు నీచెవుల వినవు. అప్పుడే రామలక్ష్మణుల తెరువు పోవద్దు కొంపమునుగు వచ్చునని యెన్నితెరంగుల జెప్పినను వినక యూప్రకారంబు జేసితివి అందుకతన నిట్టి మహోత్పాతంబులు బుట్టినవి ఇకనయినను రామలక్ష్మణుల శరణుజొచ్చి [illegible] వారలకు మరల వారల నంపివచ్చెదనని చెప్పుచున్నావు నే నేమి [illegible] భాగ్య మీలాగునుండగా నెవ్వరు తప్పింపగలరు. నేటితో సరి నీవు [illegible] ప్రాణంబులతో మరలివచ్చుట లేదు. అనియు నిట్లనేక విధంబుల చేత [illegible] దుఃఖించుచు దుఃఖసముద్రంబున మునిగియుండగా నా మైరావణుం డది వచ్చి [illegible] యున్న తనరథంబు నెక్కి అనేక గుఱ్ఱంబులు లక్షలగజంబులు [illegible] కోట్లపదాతులును వెంబడించిరాగా మరియు గజశిరంబులుగలవారు కొందరు, ఒంటెశిరస్సుగలవారు కొందరు, యిట్లనేక వికృతరూపంబుల ధరించియున్న రాక్షసులు తన్ను చుట్టినడుమ నట్టహాసంబుగ వచ్చుచుండ పెడబొబ్బలు యేనుంగుల ఘీంకారంబులు, గుఱ్ఱంబుల హేషంబులును, భేరీమృదంగాది వాద్యంబుల పెటపెటధ్వనులు భూమ్యంతరిక్షముల నిండియుండునట్లు కనబడుచున్న చతురంగబలంబులంగని యాంజనేయుండు కాళికాదేవితో నిట్లనియె.

ఓ త్రిపురసుందరీ! యిదిగో అనేక దళంబులు వచ్చుచున్నవి. మరియు మైరావణుడు వచ్చుచున్నట్లు కనబడుచున్నది. ఈసమయమందు రామలక్ష్మణులను దుర్గండిని నీవు భద్రంబుగా కాపాడవలయునని చెప్పి గుడితలుపులు బిగియించి బిగమువేసి తనమీదికి వచ్చు సేనలో నతిశీఘ్రముగ జొచ్చి చీకాకుబడ జేసి రథముల నెత్తి రథములను యేనుగుల నెత్తి యేనుగులను గుఱ్ఱంబులచే గుఱ్ఱంబులను గొట్టి చంపుటయేగాక మిగులబలశాలులయియుండునట్టి రాక్షసుల నొడిసిపట్టుకొని నేలంబడగొట్టి చంపుచున్న యాంజనేయునిం జూచి మైరావణుండు కోపించి ఓయి దుర్మార్గుడా! ఆరాక్షసుల నేల చంపెదవు. నాతట్టు తిరుగు ఇదిగో నీపని మట్టుపెట్టెదనని చెప్పి మిగుల వాడిగల నారాచముల చేత నొప్పించి బాణవర్షములు గురియింపవలసి యాంజనేయుండు కాళికాదేవిగుడిముందరనున్న ధ్వజస్తంభమును పెకలించి దానిచేత వానిరథంబునకు గట్టియున్న వేయిగుఱ్ఱంబులజంపి సారథినిం బరిమార్చి రథంబును చూర్ణంబు గావించి యిట్లంతయు నిర్మూలంబుజేయు నా మైరావణుండు క్రిందికి దుమికి హనుమంతునిబట్టి పిడిగుద్దులు గ్రుద్దుచున్న నాంజనేయుం డొకింత జొచ్చినవాడై కోపోద్దీపితమానసుండయి తనబలంబుకొలది

ట్టులు గిరగిరందిప్పుచు నామైరావణుని కపాలంబు పగులునట్లు గుద్ది నేలంబడగొట్టగా గుద్దులు బయిటబడి విలవిలతన్నుకొనుచు ప్రాణంబులు విడిచియుండినట్లు పడియుండె [illegible] మరల లేచి యాంజనేయు నెదుర్కొని రొమ్మునగుద్దితోసిన వాడాంజనేయుండు క్రిందపడి కొంతతడవు ఆశ్చర్యమునొంది మరల లేచి యాపాతాళలంకేశ్వరుని కాళ్ళనొడిసిపట్టి గిరగిరందిప్పికొట్టిన నాపాతాళలంకేశ్వరుని దేహమంతయు తునియలయి భూమిపయిబడి జచ్చెను. యిట్లు చచ్చియు మరల లేచి యాంజనేయుని కపాలంబుపడగుద్ది తోసిన నేలంబడి మూర్ఛబోయి లేచి యితని [illegible] చంపినా జావక యున్నాడు. ఓకాళికాదేవీ యీతని నీగోపురము మీదనున్న శిఖరంబులను బెరికి దానిచే గొట్టుచున్నాను. మరల లేచివచ్చినయెడల నావెనుక నీప్రాణంబులు పుచ్చుకొందునని ప్రతిజ్ఞగా బలికి యాశిఖరంబును బెరికి గిరగిరందిప్పి దానిచే నాపాతాళలంకేశ్వరుని రొమ్మునం బలంగొట్టి చంపగ [illegible] చుండి సింహనాదము చేయ నాంజనేయుండదిచూచి [illegible] కాళికాదేవిని జంపెదనని గోపంబుతో చెప్పుచుండ [illegible] గ్రహంబున నేమిసేయదలచియున్నాడో [illegible] నేనేమి చేయుదును. వీనికి బ్రహ్మవరంబుగ [illegible] కొకయుపాయంబు చెప్పెద వినుమని యిట్లనియె.

'ఉదయపర్వతసమీపంబున ముప్పదియోజనంబుల [illegible] దానియందు వేయిశిఖరములు గలవు. దానియందొక [illegible] నింగనిపెట్టి మరికొంతదూరంబు వెళ్ళగా నచట [illegible] వానియందేడు గొప్పతుమ్మెదలున్నవి. ఆతుమ్మెదలను [illegible] యెదుట గనబడుచున్న పాతాళలంకేశ్వరునిజంపి [illegible] నీయేడుతుమ్మెదలను గొట్టిత్రోచి వెంటనే నీవన్నిసముద్రంబులు దాటి [illegible] ద్రమైన మంచినీళ్ళసముద్రంబులో స్నానంబుచేసి వచ్చి పడియున్న పాతాళలంకేశ్వరుని శవమునుజూచి లేవని యింతటితో సరిపోవుచున్నాడు. తిరగాబ్రతికి రాడు. [illegible] మంబున జేయవలయు నిట్లు బ్రహ్మపరాక్రమంబనిన విని హనుమంతుండంతవని చ్చగాయని కొంతసేపాలోచించి ధైర్యంబును దెచ్చుకొని యాపాతాళలంకేశ్వరుని హస్తములు రెండును తనవాలంబున ముడివేసి పట్టుకొని యీడ్చుకొనివచ్చి తులాని ధ్రంబుజొచ్చి యావలనున్న తామరపుష్పంబుగుండ పిన్నరూపంబుదాల్చి యందులో జొచ్చి బయలువెడలి బ్రహ్మాండరూపంబు ధరియించి పిమ్మట లవణేక్షుసురాసర్పిదధిక్షీర జలార్ణవంబులలో నేడవసముద్రంబుదాటి గగనమార్గంబున వెగసిపోయి సూర్యుడుదయించుటకుముందుగా నచ్చటికి ప్రవేశించి యాసూర్యునకు నమస్కరించి యుయుదయపర్వతసమీపమున ముప్పదియోజనంబులుదాటి మార్గంబుపట్టి పోవుచుండ తన వాలంబున గట్టబడియున్న మైరావణునకు బ్రాణాంతకసంకటంబయి ఓరిహనుమంతా విడువుము. ప్రాణములూడెరాయని యఱచుచున్న వినుపక చెట్లయందును మండ్లయందును నీడ్చుకొని వేయిశిఖరంబులుగలిగియున్న నాపర్వతసమీపంబున జేరి యచ్చటది చూడగానె నాతుమ్మెదలు సంచరించుచుండెను. అది కాళికాదే నెలవిచ్చియున్న వాక్యంబులను స్మరించి యాశ్చర్యమునొంది యాతుమ్మెదలు వెళ్ళుచున్నతోవంజనిజా

దను వచ్చుట నేడుగృహంబులు గమపిలప వాగృహద్వారంబుజొచ్చి
దుర్మ్మదలఁబట్టిచెంతనుంచుకొని అచ్చటనుండి మరలముప్పదియోజనములదూ
రంబునఁ బర్వతంబుజేరి యాపర్వతమెక్కి రాబడి గగనంబున కెగయ నంతరిక్షం
బున సప్తసముద్రంబులనుదాటి తామరపుష్పంబునుగడచివచ్చిన పాతాళలంకేశ్వ
కాళికాదేవికి బలియిచ్చెదనని బ్రహ్మాండరూపంబుదాల్చి యతనిభూమిపయిబడద్రొ
యాపాతాళలంకేశ్వరునిపై నాయేడుతుమ్మెదల బడవయిచి మరలవచ్చి తులాద్వా
బుదాటి చిన్నరూపంబుయెత్తి తామరపుష్పంబుజొచ్చి వెడలి సముద్రములకడను
మంచినీళ్ళసముద్రములో స్నానంబుచేసి మగల గగనమార్గంబున కెగసివచ్చి తా
కొలనులో సూక్ష్మరూపంబుదాల్చి మొదటజూచినచోటికివచ్చి పాతాళలంక ప్రవే
చి తులాద్వారంబు వెలువడి కాళికాదేవి సమీపంబునకువచ్చి నిలుచుండి పాతాళలం
కేశ్వరునిజూడగా విలవిలతన్నుకొని ప్రాణంబులువిడిచి పాతాళలంకేశ్వరుండు చ
పోయెను.

అంతట నాంజనేయుండా కాళికాదేవికి నమస్కరించి యిట్లనియె. ఓతల్లీ
పాతాళలంకేశ్వరునిగూడ నీకు బలియిచ్చితిని. అని దృఢభక్తితో పలుకగా దేవి మి
యత్యంతానందభరితురాలాయెను.

అపుడు తనకుమారుడయిన మత్స్యవల్లభుండువచ్చి తండ్రికి నమస్కరింప కొడు
నాలింగనంబుజేసి దీవించి ఓపుత్రికా! నీవీపాతాళలంకారాజ్యంబున కభిషిక్తుండవ
యాదుర్దండి కుమారుని బిలిపించి యతనికి యువరాజపట్టంబుగట్టి మీరిరువురు సు
బుగ నుండుడని యాజ్ఞాపించి కాళికాదేవినిజూచి యోతల్లీ! కాళికాదేవీ! త్రి
సుందరీ! సూర్యోదయంబుగాకమున్నె రామలక్ష్మణులం గొనిపోవలయునని చెప్పగ
నాదేవియనుజ్ఞ బడసి రామలక్ష్మణులున్న పెట్టెను తనశిరస్సునను౦చుకొని తులాద్వార
బుగడచి సూక్ష్మరూపంబుతో బారి ముప్పదియోజనంబులదూరముపరిక్రమించి వచ్చి
లంకకు నుత్తరద్వారంబున వెడలివచ్చుచున్న హనుమంతునిజూచి విభీషణసుగ్రీవా
గదజాంబవదంగదపాత్రగంధమాదననీలసుషేణాదులు మొదలయిన వీరవానరులుపొం
గిచూచి యనేకవిధస్తోత్రంబులు చేసిరి. పిమ్మట విభీషణాదులత్యంతసంతోషంబుతో
స్వాముల దర్శనంబుజేసికొని యంతలో సూర్యోదయంబాయెనుగాన సూర్యకిరణంబు
లా స్వాములవారిమీదను తక్కినవారలమీదను ప్రసరింపగా చూర్ణంబుచల్లబడియున్న
మాయపొడి చెదరిపోయినందున నందరు సుఖంబుగ నిద్రించుచున్నవారు మేల్కొన్న
తెరంగున లేచిరి. పిమ్మట నాటిదినంబుననే శ్రీరామచంద్రుడు రావణసంహారంబుజేసి
లంకనువిభీషణునకు పట్టంబుగట్టి పుష్పకవిమానమెక్కి అయోధ్యానగరంబున బ్రవే
శించి శ్రీసీతారాములుపట్టాభిషిక్తులయి పదునొకండువేలయేండ్లు బహుధర్మంబుగా
రాజ్యపాలనంబుజేయుచు పుష్పవర్షంబులు గురియించుచు సుఖంబుగానుండిరి; గాన
నీ కథ నెవ్వరయినను చదివినను వ్రాసినను వినినను ముద్రింపజేసినను అచ్చువేయించి
నను అట్టివారలీజన్మంబున సకల సుఖంబు లనుభవించి తుదను శ్రీరామచంద్రు
పాదారవిందంబుల జేరుదురు.

శ్రీసీతాలక్ష్మణ భరతశత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్రార్పణమస్తు.

మైరావణచరిత్రము—సంపూర్ణము,